# అతిశయించువాడు ప్రభువునందే అతిశయింపవలెను

## (Let Him Who Boasts Boast in the Lord)

## ఉపోద్ఘాతం

దేవుని వాక్యం, మన స్వభావంనందలి మనస్సుతోను, హృదయంతోను మరియు మనస్సాక్షితోను ఎలా మాట్లాడుతుందో గత పాఠంలో మనం అర్థం చేసుకున్నాం. ప్రతి వ్యక్తి ఆత్మ దేవుని యొద్ద నుండి వచ్చెను మరియు ఆ ఆత్మ ఆయన పోలికను కలిగియుంటుంది (హెబ్రీ. 12:9; యాకోబు 3:9). దేవునికి మనస్సు, హృదయం మరియు మనస్సాక్షి ఉన్నాయి గనుక ప్రతి ఒక్క మానవునికి కూడా అవి ఉన్నాయి. మొదట ప్రతి వ్యక్తి ఆత్మ అతడు జన్మించిన కుటుంబము యొక్క పోలికలోకి మరియు సమాజము యొక్క పోలికలోకి **మార్చబడుతుంది.** అణకువతో నేర్చుకోవడం (passive learning) అంటే ఇదే. ఇది దేవుని యొద్ద నుండి వచ్చిన మన ఆత్మలు మన వ్యక్తిగత ప్రస్తుత "మనము" (self)గా ఎలా మారునో తెలియజేయు ప్రారంభ ప్రక్రియ. కొరింథీ అన్యులు మరియు యూదులు దేవుని క్రొత్త నిబంధనను అంగీకరించ వలసివచ్చెను. దీనిని బట్టి వారు **ప్రాచీన స్వభావాన్ని విడిచిపెట్టి నవీన స్వభావాన్ని ధరించుకోగలరు** (కొరింథీ. 3:1-6; హెబ్రీ. 8:10-12; ఎఫెసీ. 4:22-24).

ప్రతి క్రైస్తవుడు తన క్రొత్త జన్మయొక్క పశ్చాత్తాప ప్రక్రియలో క్రొత్త నిబంధనను అంగీకరిస్తాడు. ప్రారంభ ప్రక్రియ ఏదనగా దేవుని వాక్యాన్ని వినడం మరియు విశ్వాసాన్ని అభివృద్ధి చేసుకోవడమై యున్నది (రోమా 10:17). చివరి ప్రక్రియ ఏదనగా; "మన మందరము ఒక్క శరీరములోనికి ఒక్క ఆత్మయందే బాప్తిస్మము పొందితిమి"(1 కొరింథీ. 12:13). ఇది కొరింథులో నున్న ప్రభువు సంఘ సభ్యులందరికీ జరిగెను. అపొస్తలుడైన పౌలు వారి మనస్సులకు, హృదయాలకు మరియు మనస్సాక్షులకు దేవుని రాజ్యాన్ని ప్రకటించనంత వరకూ వారు "దేవుని సంఘమై" యుండలేక పోయారు (1 కొరింథీ. 1:2; అపొ. కార్య. 20:25; 1 కొరింథీ. 4:20). ఈ మారుమనస్సు పొందిన వ్యక్తి ఇప్పుడు పరిశుద్ధాత్మతో సహవాసం కలిగి తన శరీరాన్ని వశపర్చుకొని దానిని దేవుని కోసం పరిశుద్ధ సాధనంగా ఉపయోగించ శక్తిమంతుడై యున్నాడు (1 కొరింథీ. 6:12-20; 2 కొరింథీ. 13:14).

దేవునివలె ప్రతి క్రైస్తవుని హృదయాన్ని మరియు మనసును నవీన స్వభావం లోనికి మార్చడానికి "యేసు రక్తమందలి క్రొత్త నిబంధన" దేవుని ద్వారా ఇవ్వబడినది (1 కొరింథీ. 2:16; రోమా 8:9). ఇది అంత్యకాల దినములలో దేవునికి మానవునికి మధ్య ప్రత్యేకింపబడిన దైవిక నిబంధన. ఇది దేవుని జ్ఞానాన్ని కోరుతుంది (1 కొరింథీ. 1:20, 21). దీనికి మానవుని జ్ఞానం అవసరం లేదు; కాబట్టి, అపొస్తలుడైన పౌలైనా ఇంకెవరైనా గాని **అతిశయించడం**లో ఏమీ లేదు. అయితే ఈ రూపాంతరము కేవలం క్రీస్తు శరీరమునందు మాత్రమే జరుగగలుగునట్లు దేవుడు నియమించాడు (1 కొరింథీ. 12:27). మానవ శరీరంలో వలెనె సంఘంలో కూడా విభజన అనేది అంగీకరించ బడదని మానవ శరీరాన్ని గూర్చి పౌలు సంఘానికి సాదృశ్యంగా చెప్పిన విషయం తేటతెల్లపరుస్తుంది.

కొరింథీ సంఘంలో ఉన్న సమస్య ఏమిటంటే "మీరు" అనే గుంపువారైన కొంత మంది సభ్యులు మనుష్యులను గూర్చి అతిశయపడుతున్నారు. "వారు" అనే గుంపు వారు పౌలుకు అపఖ్యాతిని కలిగించాలని కొంత మంది సంఘసభ్యుల బలహీనతలను ఉపయోగించుకొంటూ యుండవచ్చు. మన చారిత్రాత్మక విశ్లేషణ ప్రకారం "మనుష్యులను గూర్చి అతిశయించుట" అనేది విభజనకు కారణమైయుండెను. అయితే పౌలు ఆ కారణాన్ని సరిచేయుటకే పత్రికలను వ్రాసాడు. **దయచేసి 1వ భాగం, మూడో పాఠాన్ని తిరిగి మరలా చూడండి.** మన సాహిత్యపరమైన విశ్లేషణలో ఈ సమస్యను సరిచేయడానికి అతడేమి చెప్పాడో మనం దృఢపరచు కోవాలను కుంటున్నాం.

ఇప్పుడు మనం మన సాహిత్యపరమైన విశ్లేషణతో పని చేస్తున్నాం. పౌలు వారి హృదయాలకు, మనస్సులకు మరియు మనస్సాక్షులకు ఏం చెప్పాలనుకుంటున్నాడో దాంతో పాటు అతిశయపడుటను అతడు ఎలా కలుపుతున్నాడో మనం చూద్దాం. ఇది వారి సమస్యకు పరిష్కారమై యుంటుంది. 1వ భాగంలో మనం అభ్యసించిన చారిత్రాత్మక సందర్భానికి అతడేమి చెప్పాడో అర్థం చేసుకోవడానికి మనల్ని మనం సిద్ధపరచుకుంటున్నాం. మేము అడగాలనుకున్న ప్రశ్న ఏమిటంటే; "ఇక్కడ చెప్పిన దేమిటి, అతడు ఎందుకు చెప్పాడు? అతని ఆలోచనను వెల్లడి చేయడానికి ఇదెలా పని చేస్తుంది? ఈ వాక్యానికి ముందు దాని తర్వాత అతడు చెప్పిన దానికి ఇదెలా సరిపడుతుంది?

పౌలు "అతిశయం" అనే పదాన్ని ఒక ప్రత్యేకమైన సాహిత్యపరమైన సాధనం వలె ఉపయోగిస్తున్నట్లు కన్పిస్తుండగా, మనం ఈ సాధ్యమగు పరిస్థితిని ఈ పాఠంలో విచారిద్దాం. వారు తమ సమస్యను గ్రహించునట్లు సహాయం చేయడానికి మరియు సంఘాన్ని ప్రోత్సహించడానికి పౌలు తన పత్రికల భాగాలను "అతిశయించుట" అనే దాని చుట్టూ ఎలా వృద్ధిపరిచాడో చూడటమే మన ఉద్దేశం:

> *సంపూర్ణులైయుండుడి, ఆదరణ కలిగియుండుడి, ఏక మనస్సుగలవారై యుండుడి, సమాధానముగా ఉండుడి; ప్రేమ సమాధానములకు కర్తయగు దేవుడు మీకు తోడై యుండును. 2 కొరింథీ. 13:11.*

## పాఠం

**అతిశయం, అతిశయించుట మరియు ఉప్పొంగుట** అనే ఈ పదాలన్నీ 1వ కొరింథీ పత్రికలోని మొదటి పెద్ద ఆలోచనా సమాహారంలో కన్పిస్తాయి (1 కొరింథీ. 1:29, 31; 3:21; 4:6, 7,18, 19;

5:2, 6). దీనిలో ఒకటి నుండి నాలుగవ అధ్యాయం వరకు ఉన్నాయి. "అతిశయపడుట" అనే పదం ఐదో అధ్యాయంలో కన్పిస్తుంది. ఈ పత్రిక ప్రారంభంలో పౌలు పరిచయం చేసిన విషయానికి ఐదు మరియు ఆరు అధ్యాయాలు అనుబంధాలుగా మనం పరిగణించవచ్చు. పౌలు యొక్క మొదటి పెద్ద సంభాషణ వెనుక ఉన్న 1వ కొరింథీ నిర్మాణానికి సంబంధించి అతిశయం, అతిశయపడుట మరియు ఉప్పొంగుట అనేవి ముఖ్య పదజాలాలేమీ కావు. అయినను, 2వ కొరింథీలో పౌలు తన పత్రిక నిర్మాణానికి సంబంధించినట్లు కనిపించు పద్ధతిలో మరలా అతడు ఈ పదాలను పలుసార్లు ఉపయోగించాడు. అతడు "అతిశయించుట" అనే పదాన్ని తను చెప్పిన సంగతికి బలం చేకూర్చేలా మలుచు కున్నాడు. చివరి నాలుగు అధ్యాయాలలో ఇది ప్రత్యేకంగా గమనించదగినది. అక్కడ అతడు ఇలా అన్నాడు, "ఏ విషయములో **అతిశయించు చున్నారో**, ఆ విషయములో వారును మా వలెనే యున్నారని కనబడు నిమిత్తము..." (2 కొరింథీ. 11:12). ఇవి కొరింథీ వరుస పత్రికలు గనుక అవి ఒకటిగానే తప్పక అభ్యసించబడాలి.

కొరింథీ పత్రికల యొక్క మన వివరణాత్మక పద్ధతిలో మనం ఇప్పుడు "గ్రంథకర్త శైలి" అనే అంశంలోనికి వెళ్తున్నాం. అతడు ఈ పత్రికలలో సారాంశాన్ని ఎలా తెలియ జేయాలనుకున్నాడు అనే విషయంలో మనం ఆసక్తి కలిగియున్నాం. సాహిత్యంలో నిర్మాణం (structure) మరియు సారాంశం (content) ఉంటాయి. పత్రికను పొందినవారు సారాంశమందు ఆసక్తిని కలిగి యుండవచ్చు -మనం కూడా సారాంశమందు ఆసక్తిని కలిగియున్నాం. మనం సారాంశాన్ని గ్రంథకర్త నిర్మాణంలో చదివినప్పుడు అది చక్కగా గ్రహించబడుతుంది. ముందుగా మనం పరిగణించే నిర్మాణం మొదటి నాలుగు అధ్యాయాలే; అయినను, నిర్మాణాన్ని గుర్తించునట్లు అధ్యాయాలను మరియు వచనాలను పౌలు ఉపయోగించలేదు. క్రీ.శ. 1207-1228 మధ్యలో స్టీఫెన్ లాంగ్టన్ (Stephen Langton) చేత అధ్యాయాల లెక్కింపు చేర్చబడింది. గూగుల్ కంప్యూటర్ పరిశోధన ప్రకారం 16వ శతాబ్దం మధ్యలో రాబర్ట్ స్టీఫెన్ (Robert Stephen) చేత వచనాలు లెక్కించ బడ్డాయి. మనం ఒక పత్రికలో నిర్మాణాన్ని ఎలా దృఢపరుస్తాం అనేది ఒక ఆలోచన యొక్క ప్రారంభం మరియు ముగింపుపై ఆధారపడి ఉంటుంది.

నమోదు చేయబడిన రెండు కొరింథీ పత్రికల కోసం ఆరు భాగాలు గల ప్రామాణిక రూపాన్ని పౌలు ఉపయోగించాడు. **మొదటిగా**, పత్రికల గ్రంథకర్త పరిచయం, **రెండవదిగా**, ఆ పత్రికలు ఎవరికి వ్రాయబడ్డాయి; **మూడవదిగా**, "మన తండ్రియైన దేవుని నుండియు, ప్రభువైన యేసు క్రీస్తు నుండియు కృపా సమాధానములు మీకు కలుగును గాక." **నాల్గవది**, మొదటి శతాబ్దంలో ప్రామాణిక రూపమున్న పత్రికల యందు "గ్రంథకర్త ప్రార్థన." **ఐదవది**, ముఖ్య విషయం మరియు **ఆరవది**, ముగింపు. ఈ రెండు పత్రికలలోను, పత్రిక ముఖ్య విషయంలోని అంశాలకు సంబంధించిన సంగతులు పౌలు ప్రార్థనలో చేర్చబడ్డాయి.

1 కొరింథీ. 1:4-9లో ఉన్న ప్రార్థన ఈ పత్రికకు చేర్చబడిన వ్రాతపూర్వక ప్రార్థన కాదు. అతడు ఇలా వ్రాసాడు, "క్రీస్తుయేసు నందు మీకు అనుగ్రహింపబడిన దేవుని కృపను చూచి, మీ విషయమై నా దేవునికి ఎల్లప్పుడు కృతజ్ఞతాస్తుతులు చెల్లించు చున్నాను." వారు "సమస్త ఉపదేశములోను సమస్త జ్ఞానములోను ఐశ్వర్యవంతులై" నందుకు అతడు అప్పటికే దేవునికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాడు. "ఏ కృపావరము నందును లోపము" లేని వారైయున్నారని అతడు సంఘానికి గుర్తుచేసాడు. వారు అతిశయించలేకపోయారు, ఎందుకంటే అవన్నియు వారికి "కృప" వలన అనుగ్రహింప బడ్డాయి, కృప అంటే -యోగ్యత లేనివారికి దయను అనుగ్రహించటం (unmerited favor). ఈ మొదటి అధ్యాయం చివరిలో పౌలు చెప్పాలనుకుంటున్న దాని కోసం అతడు గ్రహీతలను సిద్ధపరుస్తూ ఉండవచ్చు. అతడు చెప్పాలనుకున్నదే మన పాఠానికి పేరైయున్నది.

పౌలు అలంకార రూపక ప్రశ్నలతో వారిని సిద్ధపరుస్తున్నాడు: "క్రీస్తు విభజింపబడి యున్నాడా? పౌలు మీ కొరకు సిలువ వేయబడెనా? పౌలు నామమున మీరు బాప్తిస్మము పొందితిరా?" (1 కొరింథీ. 1:13). ఈ వేయబడిన ప్రతి ప్రశ్నకు వారి జవాబు కేవలం -లేదు, లేదు మరియు లేదు. వారు తమ హృదయాలలో తెలుసుకున్న వాటిని కార్యరూపం చేస్తే, "ప్రకృతి సంబంధులైన మనుష్యులు" అనే తమ ఆలోచనను వారు ఒప్పుకొన్నవారైయుంటారు (1 కొరింథీ. 3:1-4). సమస్య పరిష్కరింపబడి ఉండేది కాని కొంత మంది **గర్విష్ఠులైనారు** (1 కొరింథీ. 4:18).

అతడు "వారిని సిద్ధపరచుటకై" తన పత్రికలో ఈ ప్రశ్నల్ని ఎలా ఉంచాడో గమనించండి. "ప్రముఖులైన ఇతరులు" అని వారు ఎవరైతే పరిగణించారో వారి చుట్టూ తిరుగుతూ విభజింప బడ్డారనే వాస్తవానికి మరియు మరొక అలంకారిక ప్రశ్నలు సముదాయానికి మధ్య అతడు ఈ ప్రశ్నల్ని ఉంచాడు: "జ్ఞాని యేమయ్యెను? శాస్త్రి యేమయ్యెను? ఈ లోకపు తర్కవాది యేమయ్యెను? ఈ లోక జ్ఞానమును దేవుడు వెఱ్ఱితనముగా చేసియున్నాడు గదా?" (1 కొరింథీ. 1:20). బహుశ వారి జవాబులు ఇలా ఉండి ఉండవచ్చు; మొదటి మూడు ప్రశ్నలకు "నాకు తెలియదు" అని మరియు చివరి ప్రశ్నకు "అవును" అని. గ్రహీతలు తమ ప్రవర్తనను గూర్చి సహేతుకంగా ఆలోచించునట్లు వారిని బలవంతం చేయడానికి ఈ అలంకారిక ప్రశ్నలు పౌలు ఉపయోగించే సాహిత్యపరమైన సాధనాలైయున్నవి. ఆ తర్వాత పౌలు ఇలా అన్నాడు, "సంగతులను పైపైననే మీరు చూచుచున్నారు" (2 కొరింథీ. 10:7). ప్రతి సభ్యుడు తన మనస్సాక్షిని పరిశోధించుకోవాలని అతడు కోరాడు (2 కొరింథీ. 4:2; 5:11). దీని తర్వాత దేవుని జ్ఞానం మరియు దేవుని శక్తికి విరుద్ధంగా మనుష్య జ్ఞానమును గూర్చి పెద్ద సంభాషణ జరిగింది. ఈ సంభాషణ లోపలే పౌలు ఈ క్రింది వాస్తవాలను పొందుపర్చాడు:

1. లోక నివాసులు మనుష్య జ్ఞానం వలన దేవుడ్ని తెలుసుకోలేదు (1 కొరింథీ. 1:21). దేవుడ్ని **తెలుసుకోవడం** మరియు దేవుని **గూర్చి** తెలుసుకోవడంలో చాలా పెద్ద తేడా ఉంది (యోహాను 17:3; మత్తయి 7:23).
2. విశ్వసించువారిని రక్షించునట్లు సువార్తను ప్రకటించటానికి పౌలు పంపబడ్డాడు. అతడు క్రీస్తునందున్న దేవుని రాజ్యాన్ని గూర్చి మరియు యేసు సిలువను గూర్చి ప్రకటించాడు (1 కొరింథీ. 1:17; 4:20; 15:3,4).
3. పౌలు ప్రకటించిన క్రీస్తు సువార్తను బట్టి దేవుడు కొరింథీ క్రైస్తవులను పిలిచాడు; కాబట్టి, వారు మనుష్య జ్ఞానమనే వెర్రితనము నుండి మరియు వారి స్వంత పాపాల నుండి రక్షించబడ్డారు. వారు దేవుని యొక్క **శక్తిని** మరియు **జ్ఞానమును** పొందినవారై నారు (1 కొరింథీ. 1:24, 30).
4. "రక్షించబడిన వారితో" అంటె దేవుని సంఘముతో వారు చేర్చబడక ముందు, మనుష్యుని కొలతల వలననైనా, వారు శక్తిమంతులు కాని లేక తెలివైన వారు కాని కాదనే వాస్తవాన్ని గూర్చి అతడు వారికి చివరిగా గుర్తు చేసాడు (1 కొరింథీ. 1:2,26; అపొ. కార్య. 2:47).

ఇప్పుడు యిర్మీయా దగ్గర్నుండి తీసుకున్న ఒక మాటను పౌలు పరిచయం చేయడానికి సిద్ధంగా ఉన్నాడు, "అతిశయించువాడు ప్రభువునందే అతిశయింపవలెను." (1 కొరింథీ. 1:31; యిర్మీయా 9:24). ఈ వాక్యం, ఈ పత్రికలలో చాలా శక్తివంతమైన సాధనంగా మారింది (2 కొరింథీ. 10:17). ఈ పాఠంలో మన ఆసక్తి ఏమిటంటే "అతిశయం" అనే మాటను అతడెలా నిర్మించాడు మరియు తన పత్రికల నిర్వహణలో దీనిని ఒక సాహిత్యపరమైన సాధనంగా ఎలా వాడెనో అను దానిని గూర్చి మనం తెలుసు కోవాలి. ప్రతిఫలంగా, "మొదటి ఆలోచనలోని పెద్ద సముదాయం"లో ఉన్న లోతైన పాఠాలను మనం తర్వాత చూస్తాం. అయినను, అపొస్తులులమని చెప్పుకుంటున్న యూదుల కోసం పౌలు పొందిపర్చియుండవచ్చనే రెండు ప్రాముఖ్యమైన సంగతులు ఉన్నాయి (2 కొరింథీ. 11:12-15).

మొదటిగా, సొస్తెనేసు సహాయ-గ్రంథకర్తగా చేర్చబడ్డాడు. మనం తప్పకుండా ఇలా అడగాలి: "అతని పేరు ఎందుకని చేర్చబడింది?" ఒక వేళ సమాజ మందిరపు అధికారిగా ఉన్నది ఈ సొస్తెనేసు గనుక అయితే, మరియు అతడ్ని కొట్టిన యూదులే గనుక దొంగ అపొస్తులుల వేషం వేసుకున్న ప్రజలయితే, అప్పుడు పౌలు వ్యతిరేకతపై ఒక అంశాన్ని సంధించి ఉంటాడని మనం గ్రహిస్తాం (అపొ. కార్య. 18:17). సంఘాన్ని ప్రోత్సహించటానికే అతని పేరు చేర్చబడియుండవచ్చును. సాతాను యొక్క మోసగాంద్రగు పనివారికి కారణం లేకుండా కొట్టివేయునట్లు ఆ పేరు చేర్చబడి యుండ వచ్చు. అది రెండు రకాలుగాను పని చేసింది. పౌలు ఉపయోగించిన పదం "మనం, మేము" అనే వాటిలో సొస్తెనేసును గుర్తించి అతడ్ని కూడా మనం లెక్కించాలి. పత్రికల నిర్మాణంలో ఒక్కరు కూడా అతడ్ని గుర్తించలేదు. అయినాసరే సొస్తెనేసు సహాయ గ్రంథకర్తగా పేర్కొనబడ్డాడు అంటే -ఖచ్చితంగా దీనికి ఒక కారణముంటుంది.

రెండవదిగా, యిర్మీయా 9:24 నుండి పౌలు తీసుకున్న వాక్యం దొంగ అపొస్త లులకు బాగా తెలిసిన వాక్యమైయుంటుంది. ఈ లేఖన భాగాన్ని యిర్మీయా ఉపయోగించిన తీరు పౌలు ఉపయోగించిన సందర్భానికి సరిగ్గా సరిపోతుంది. ఇద్దరూ దేవుని జ్ఞానాన్ని మనుష్య జ్ఞానంతో పోలుస్తున్నారు. దయచేసి యిర్మీయా 9:12, 23, 24 చదవండి. పౌలు వ్యతిరేకులు, వాస్తవానికి వారు గర్విష్టులైన సంఘసభ్యుల బలహీనతల ద్వారా పనిచేస్తున్న సాతాను యొక్క యూదులైయుండిరి. అయితే అతడు చెప్పిన వాక్యం తమ లాభం కోసమేనని వారు అర్థం చేసుకుని యుండవచ్చు.

"అతిశయించుట" అనే అతని సాంకేతిక పదజాల వాడకం మరలా మూడో అధ్యాయం, ఇరవై ఒకటో వచనంలో కనబడుతుంది. పౌలు వర్తమానానికి మూలం మరియు దాని అన్వయింపులో గల అతని పాత్రను గూర్చియే రెండు, మూడు అధ్యా యాలలో ఉన్న సారాంశం. ప్రతి మానవునిలో దేవుడు సృజించిన మహిమ కొరకైన అవసరతను తీర్చడాన్ని గూర్చిన దేవుని రహస్య జ్ఞానాన్ని అతనికి బయల్పరచిన పరిశుద్ధాత్ముని నుండి అతడు ఆ వర్తమానాన్ని పొందాడు (1 కొరింథీ. 2:7, 12, 13). అతడు తన ప్రసంగంలో "జ్ఞానయుక్తమైన తీయని మాటలను" వాడకుండా ఉండటానికి చాలా జాగ్రత్తపరుడైయుండెను, ఎందుకంటే విశ్వాసులు దేవుని శక్తియందు విశ్వాసముంచాలని అతడు కోరాడు. గర్భములో పడినప్పటి నుండి ప్రతి వ్యక్తిలో సృజించబడిన స్వాభావిక అవసరతను గూర్చి దేవుడు మరియు యేసు ఎఱిగిన వారైయున్నారు (1 కొరింథీ. 2:4, 5; మత్తయి 6:32, 33).

ఒకటో అధ్యాయంలో గల పౌలు జాబితాలో ఉన్న నలుగురిలో నుండి అతడు తన పేరును మరియు అపొల్లో పేరును ఎన్నుకున్నాడు. తర్వాత అతడు అలంకార రూపకంగా ఇలా అడిగాడు; "అపొల్లో ఎవడు? పౌలెవడు?" 1 కొరింథీ. 3:5. సంఘానికి ఈ మనుష్యులు తెలుసు. సభ్యులు విభజింపబడకముందు సంఘానికి సంబంధించి సంఘసభ్యులు ఈ మనుష్యులను గూర్చి ఆలోచించగలిగారు. ఆ మనుష్యులు కొరింథుకు రాకముందు అక్కడ ఏమి లేదో దానిని కట్టడానికి వారు యేసుతో పాటు సహాయ నిర్మాణకులని వారిని గూర్చి సంఘసభ్యులు ఆలోచించాలని పౌలు కోరాడు. పౌలు విత్తనాన్ని విత్తాడు. అతడు సంఘాన్ని స్థాపించలేదు. అతడు **దేవుని వాక్యాన్ని** నాటాడు (స్థాపించాడు) -ఆ విత్తనమే "రాజ్యమును గూర్చిన వాక్యము" (మత్తయి

13:19; లూకా 8:11). వాక్యము దేవుని యొద్ద నుండి పౌలు దగ్గరకు వచ్చెను. కొరింథులోని సంఘసభ్యులలో ఉన్న రాజ్యము అభివృద్ధియగునట్లు చేసింది దేవుడే, పౌలు కాదు (1 కొరింథీ. 3:7; లూకా 17:20, 21).

సభ్యులు "దేవుని వ్యవసాయమును, దేవుని గృహమునై" యున్నారు. 1 కొరింథీ. 3:9. వారు సంఘములో పౌలుకు సభ్యులు కాదు. అతడు రెవరెండ్-పౌలు కాదు. కనీసం అతడు "బోధకుడు" (the preacher) అని కూడా చెప్పుకోలేదు. అతడు దేవుని వాక్యానికి బోధకుడు (a preacher). కొరింథులో అతని బోధ ఒక దానికి పునాది వేసింది దానికి దేవుని జ్ఞానం అవసరమైయుంది. కొరింథులో ఉన్న ఈ ఆత్మీయ నిర్మాణం "దేవుని ఆలయమైయుండెను." పరిశుద్ధాత్మ సభ్యులలో నివసించెను. **"కాబట్టి యెవడును మనుష్యులయందు అతిశయింపకూడదు;"** (1 కొరింథీ. 3:21). ఎంత సులువైన ముగింపో! ఇంకా క్రైస్తవ ప్రపంచం అతడు చెప్పిన సంగతిని గ్రహించలేదు.

నాల్గో అధ్యాయంలో మనుష్యులను గూర్చి కాక "ప్రభువునందు అతిశ యించుట" అనే అతని అంశాన్ని కొనసాగిస్తుండగా అతడు తనను కాపాడుకోటానికి సంభాషిస్తున్నట్లు కనబడవచ్చు. ప్రస్ఫుటంగా అతడు తనను తాను కాపాడుకోటానికి ప్రయత్నించడం లేదు -ఎందుకంటే అతడు తరువాత ఇలా చెప్పాడు; "మేమింత వరకు మా విషయమై మీకు సమాధానము చెప్పుకొను చున్నామని మీకు తోచునేమో. దేవుని యెదుటనే క్రీస్తునందు మాటలాడుచున్నాము; ప్రియులారా, మీ క్షేమాభివృద్ధి కొరకు ఇవన్నియు చెప్పుచున్నాము" (2 కొరింథీ. 12:19). పౌలు యేసుక్రీస్తు చేత పంపబడ్డాడు. పౌలు దేవుని దృష్టిలో మాట్లాడెను; అంటే దేవునితో మరియు యేసుతో పాటు ఉండి మాట్లాడెను (2 కొరింథీ. 10:4-6; 11:31). అతడు తనను తాను కాపాడుకొనవలసిన అవసరం లేదు, కాని అతని వ్యతిరేకతకు ముందు సంఘసభ్యులు అతడ్ని కాపాడుతూ ఉండి యుండవచ్చును (2 కొరింథీ. 5:11, 12; 12:11). అతడు ఇలా వ్రాసాడు, "ఈలాగున క్రీస్తు సేవకులమనియు, దేవుని మర్మముల విషయములో గృహనిర్వాహకులమనియు ప్రతి మనుష్యుడు మమ్మును భావింపవలెను" (1 కొరింథీ. 4:1).

తర్వాత అతడు హెచ్చరించాడు:

> *సహోదరులారా, మీరు మమ్మును చూచి, **లేఖనములయందు వ్రాసియున్న సంగతులను అతిక్రమింపకూడదని** నేర్చుకొని, మీరొకని పక్షమున మరియొకని మీద **ఉప్పొంగకుండు నట్లు,** ఈ మాటలు మీ నిమిత్తమై నా మీదను అపొల్లో మీదను పెట్టుకొని సాదృశ్య రూపముగా చెప్పియున్నాను, ఎందుకనగా నీకు ఆధిక్యము కలుగజేయువాడెవడు? **నీకు కలిగిన వాటిలో పరునివలన నీవు పొందనిది ఏది? పొందియుండియు పొందనట్లు నీవు అతిశయింపనేల?"*** 1 కొరింథీ. 4:6, 7.

1 కొరింథీ. 4:8-13లో అతిశయ పరిహాసంగా చెప్పబడిన దానిలో పౌలు పని చేసాడు. ఉన్న వాస్తవ పరిస్థితిని ఎక్కువ చేసి చెప్పునట్లు అనుమతించే సాహిత్య పరమైన సాధనమే అతిశయోక్తి (hyperbole). సంఘంలోని గర్వముగల సభ్యులు **రాజులు** కారనేది, అతడు మరియు "మనం" అని చెప్పబడినవారు **లోకానికి మురికి** కారనేది కూడా స్పష్టమే. ఈ పత్రికలలో అతడు "బెత్తముతో రావలెనా?" అంటూ ఒక్కసారి కంటె ఎక్కువ సార్లు తెలియజేసుకున్నాడు గనుక మనం అతని ఉద్దేశాన్ని అర్థం చేసు కోవాలి. ఈ సందర్భంలో అతడు చెప్పే సంగతి ప్రస్ఫుటంగా కనబడుతుంది. "మేము క్రీస్తు నిమిత్తము వెర్రివారము, మీరు క్రీస్తునందు బుద్ధిమంతులు;" అని అతడు చెప్పుట వలన వారి సంబంధము ఎంత పరిహాసంగా మారిందో సంఘము చూసు కోవాలని కోరాడు. దేవుని యొద్ద నుండి తాము పొందిన క్రొత్త జ్ఞానాన్ని గూర్చి అతిశయించటంలో వారు అపరాధ భావం గలవారైయుండిరి, వారే తమ స్వంత సాధన వలన జ్ఞానాన్ని సంపాదించినట్లు భావించిరి; అట్లుండగా, పౌలు వారిని కని "వారికి తండ్రియాయెను." "మిమ్మును సిగ్గపరచవలెనని కాదు గాని నా ప్రియమైన పిల్లలని మీకు బుద్ధి చెప్పుటకు ఈ మాటలు వ్రాయుచున్నాను" (1 కొరింథీ. 4:14) అని చెబుతూ అతడు ముగిస్తున్నాడు.

మన సాహిత్యపరమైన విశ్లేషణలో మనమేమి నేర్చుకున్నాం? మరొక మాటలో, కొరింథీ సంఘంలో ఉన్న విభజన సమస్యను సరిచేయడానికి దైవ ప్రేరేపణ వలన పౌలేమి చెప్పాడు? 1వ కొరింథీ పత్రికలోని మొదటి నాలుగు అధ్యాయాలను మనం జాగ్రత్తగా విశ్లేషించినందున మనం నేర్చుకున్న దానిని తర్వాత కొరింథీ పత్రికల వివరణాత్మక అభ్యాసం కొరకు ఒక నేపధ్యంగా ఉపయోగిస్తాం. గనుక మనం నేర్చుకున్న దానిని గూర్చియు మరియు మనం నేర్చుకున్న అంశాలను గ్రంథకర్త "అతిశయించుట" అనే పదానికి ఎలా ముడిపెట్టాడు అనే దానిని గూర్చియు ఇప్పుడు మనం సంక్షిప్తం చేయగలగాలి.

కొరింథీ సంఘసభ్యులు సమస్త విషయాలలో ఐశ్వర్యవంతులైరి గనుక పౌలు తన ప్రార్థనలలో దేవునికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాడు. పైనచెప్పిన లేఖనంలో అతడు వారినిలా అడిగాడు "నీకు కలిగిన వాటిలో నీవు పొందనిది ఏది?" కొంత మంది సంఘసభ్యులు తమ స్వంత సాధన వలన వారు సంపాదించుకున్నట్లుగా తమ ప్రస్తుత వరాలను గూర్చి **అతిశయించుచుండిరి.** వీటిలో పరిశుద్ధాత్ముని వలన కలిగే కొన్ని ప్రత్యేక కృపావరాలు కూడా ఉన్నాయి (1 కొరింథీ. 12:7-11). వారి అతిశయం మరియు గర్వం విభజనలకు కారణమయ్యింది. ఏ రకమైన విభజనలు? అన్ని మతాలలోను నేడు జరుగుతున్నట్లుగానే ఆ రోజు జరిగింది. క్రైస్తవ్యంలో ఇది మొట్టమొదటి సమస్యయైయుండెను. ఇది కొరింథులోని దేవుని సంఘములో ప్రారంభమయ్యెను. పౌలు మన కోసం సమస్యను గుర్తిస్తున్నాడు మరియు దానికి పరిష్కారాన్ని కూడా ఇస్తున్నాడు. మనం

ఇది వినాలి ఎందుకంటే క్రీస్తునందున్న అనేక దేవుని సంఘాలలో ఇది ఇప్పటికే జరిగింది. కాని వారు ఇంకా ఇది జరిగిందని గుర్తించలేదు.

మనం ఏం నేర్చుకున్నాం: సంఘ సభ్యులు వర్తమానికుని వైపే చూస్తున్నారు కాని దేవుని శక్తి వర్తమానంలో ఉందనే సంగతిని మనస్సునందు గుర్తుంచుకోవడంలో విఫలమవుతున్నారు. పౌలు వారిని ఇలా అడిగాడు, "పౌలెవడు?" విశ్వాసుల జీవితాలను మార్చే గొప్ప సంగతులను మరియు అద్భుతమైన సంగతులను అతడు ప్రకటిస్తున్నాడనేది ఖచ్చితం. నేడు చాలా మంది చేస్తున్నట్లుగానే, వారు కూడా వర్తమానాన్ని పంపిన దేవుని నుండి మరియు సిలువ ద్వారా వర్తమానాన్ని సాధ్యపరచిన యేసు నుండి, తమ ఆధ్యాత్మిక భక్తిని ప్రకటిస్తున్న మానవుని వైపుకు మళ్లిస్తున్నారు. వారు వర్తమానికుని గూర్చి **అతిశయపడుతున్నారు**, కాని వర్తమానాన్ని ఇచ్చి వారి ఆత్మీయ ఎదుగుదలకు కారణమైన దేవుని గూర్చి అతిశయపడటం లేదు. ఆలోచన వెంబడి ఆలోచనలో ఈ నాలుగు అధ్యాయాలను మనం తర్వాత అభ్యసిస్తుండగా మన మనస్సులో నుంచుకోవాల్సినది ఇదే. ఐదవ అధ్యాయంలోని చారిత్రాత్మక సమాచారం సమస్య యొక్క తీవ్రతను మరింత నొక్కి చెప్పటానికి జత చేయబడి యుండవచ్చును. "మీలో ఒకడు తన తండ్రి భార్యను ఉంచుకొన్నాడట... ఇట్లుండియు మీరు ఉప్పొంగుచున్నారే" (1 కొరింథీ. 5:1, 2). పౌలు మరలా యిర్మీయా మాటలను ఉపయోగించాడు, "మీరు **అతిశయపడుట** మంచిది కాదు. పులిసిన పిండి కొంచెమైనను ముద్దంతయు పులియజేయునని మీరెరుగరా?" (1 కొరింథీ. 5:6). అవును, ఈ అలంకారిక ప్రశ్నకు కూడా వారికి జవాబు తెలుసు.

మన తర్వాత పాఠంలో గల 2వ కొరింథీ పత్రికలో ఉన్న పౌలు యొక్క "అతిశయించుట" అనే వాడకాన్ని మనం అనుసరించడం కొనసాగిద్దాం. 2 కొరింథీ. 1:12, 14; 5:12; 7:14; 8:24; 9:2, 4; 10:8,13-17; 11:10, 12, 16, 18, 21, 30; 12:1, 5, 9.

## చర్చ కోసం ప్రశ్నలు

1. కొరింథీ క్రైస్తవుల మనస్సుతో, హృదయంతో మరియు మనస్సాక్షితో పౌలు మాట్లాడుచున్న ఉద్దేశం వారి ఆత్మల మూలానికి ఎలా సంబంధించినదై యుంటుంది? ఈ రెండూ క్రీస్తునందున్న దేవుని క్రొత్త నిబంధనకు ఎలా సంబంధించినవైయుంటాయి?
2. మనం సాహిత్యపరమైన విశ్లేషణను చేయడానికి ముందు చారిత్రాత్మక విశ్లేషణ చేయడం ఎందుకని ప్రాముఖ్యం?
3. సాహిత్యపరమైన విశ్లేషణ మరియు అతిశయమునకు పర్యాయ పదములుగా పౌలు ఉపయోగించిన పదాలు గ్రంథకర్త శైలికి సంబంధించి ఎలా ఉంటాయి?
4. ఈ పత్రికల సారాంశం కోసం పౌలు పత్రికా నిర్మాణాన్ని గుర్తించటానికి మనం అధ్యాయాల మీద ఆధారపడలేము గనుక, మనం అతని పత్రికా నిర్మాణాన్ని ఎలా దృఢపరుస్తాం?
5. కొరింథీ సంఘానికి సంబంధించి దేని నిమిత్తం పౌలు ఎల్లప్పుడూ దేవునికి కృతజ్ఞతలు చెల్లిస్తుండెను? అతడు తర్వాత చెప్పిన అలంకారిక ప్రశ్నావళిలో తన ప్రార్థన గూర్చి అతడు ఈ సమాచారాన్ని ఎలా ఉపయోగించాడు?
6. పౌలు ఉపయోగించిన అలంకారిక ప్రశ్నలు క్రైస్తవులు వారి సమస్యను పరిష్కరించు కునేలా వారిని అవి ఏ భావంలో సరి చేసాయి? తమకు తెలిసిన వాటి నిమిత్తం అతిశయించుచున్న వారిపట్ల అతడు చేసిన ప్రయత్నం ఏమిటి?
7. లోక పరిమాణాల ప్రకారం తమ జ్ఞానాన్ని సంపాదించిన ప్రజలు ఎందుకని దేవుని గూర్చి తెలుసుకోలేకపోయారు?
8. ఒకటో అధ్యాయంలో గల వారి విభజన సమస్యను పరిష్కరించే అతని యత్నాన్ని ముగించ టానికి యిర్మీయా దగ్గర్నుండి పౌలు తీసుకున్న వాక్యం ఎలా ఉపయో గపడిందో చూపండి.
9. 1వ కొరింథీ పత్రికకు సొస్తెనేసు సహాయ-గ్రంథకర్త అని చేర్చడమనేది అపొస్తలు లమని చెప్పుకున్న యూదులకు సంబంధించి పౌలు చేత ఎలా వాడబడింది?
10. దేవుని వాక్యాన్ని బోధించటానికి "జ్ఞానయుక్తమైన తీయని మాటలను" ఎందుకని పౌలు వాడలేదు?
11. మూడో అధ్యాయం చివరిలో పౌలు వాడిన అతిశయం అనే పదాన్ని కట్టడానికి "పౌలెవడు?" అనే అలంకారిక ప్రశ్న ఎలా పనిచేసింది? సహేతుకంగా ఆలోచించే ప్రజలకు "యెవడును మనుష్యుల యందు అతిశయింపకూడదు" అనే అతని హెచ్చరిక కారణం గలదిగా చేసిన అతని ముఖ్య సంగతి ఏమిటి?
12. పౌలు తనను తాను కాపాడుకొనవలసిన అవసరముందని తలంచాడా? మీ జవాబు కాపాడుకొండి.
13. "వ్రాసియున్న సంగతులను అతిక్రమింపకూడదని" అనే పౌలు హెచ్చరిక సంఘంలో ఉన్న వారి విభజన సమస్యకు ఎలా పరిష్కారమయ్యిందో వివరించండి.
14. పౌలు తన పద్దెనిమిది నెలల పరిచర్య తరువాత అతడు వెళ్ళిపోయినప్పుడు కొంత మంది కొరింథీ క్రైస్తవుల ఆధ్యాత్మిక భక్తి ఎలా స్థానభ్రంశం చెందింది?